II

Total No. of Questions – 32
Total No. of Printed Pages – 4

Regd. No.

## Part – III
## COMMERCE, Paper – II
## (Telugu Version)

Time : 3 Hours]  [Max. Marks : 100

### PART – I (Marks – 50)
### SECTION – A  2 × 10 = 20

**సూచన :** ఏవైనా **రెండు** ప్రశ్నలకు **40** పంక్తులకు మించకుండా సమాధానములు వ్రాయుము.

1. బ్యాంకింగ్‌ను నిర్వచించి, వాటి విధులను వివరించండి.
2. సెబీ (SEBI) లక్ష్యాలు మరియు విధులను వివరించండి.
3. వినియోగదారుల రక్షణ చట్టం 1986 క్రింద వినియోగదారుని సమస్యల పరిష్కారానికి యంత్రాంగంను వివరించండి.

### SECTION – B  4 × 5 = 20

**సూచన :** ఏవైనా **నాలుగు** ప్రశ్నలకు **20** పంక్తులకు మించకుండా సమాధానములు వ్రాయుము.

4. ఎంట్రిప్రిన్యూర్ యొక్క ఐదు లక్షణాలు వివరించండి.
5. ఎంట్రిప్రిన్యూర్ రకాలను వివరించండి.
6. ప్రత్యేక ఆర్థిక మండలి (SEZ) అనగా నేమి ? దాని యొక్క ధ్యేయాలను తెలుపుము.
7. వర్తకము అనగా నేమి ? స్వదేశీ వర్తకంలోని రకాలను తెల్పండి.
8. జీవిత భీమా పాలసీ ప్రయోజనాలను తెల్పండి.
9. ప్రాథమిక మార్కెట్‌కు, ద్వితీయ మార్కెట్‌కు మధ్యగల తేడాలు ఏవి ?

### SECTION – C  5 × 2 = 10

**సూచన :** ఏవైనా **ఐదు** ప్రశ్నలకు **5** పంక్తులకు మించకుండా సమాధానములు వ్రాయుము.

10. ఎంట్రప్రిన్యూర్ యొక్క ఏవేని రెండు విధులను వ్రాయుము.
11. ఎంట్రప్రిన్యూర్ అనగా నేమి ?

12. టోకు వర్తకుడు

13. ద్వంద్వ భీమా

14. బాండెడ్ గిడ్డంగులు

15. సెన్సెక్స్

16. విత్త మార్కెట్

17. వినియోగదారుని రక్షణ అంటే ఏమిటి ?

**PART-II (Marks-50)**
**SECTION – D** $1 \times 20 = 20$

సూచన : క్రింది ప్రశ్నకు సమాధానం వ్రాయండి.

18. 31-12-2015 నాడు శరత్, సింధూల ఆస్తి, అప్పుల పట్టీ ఈ విధంగా ఉంది. వారు లాభ, నష్టాలను 4 : 1 నిష్పత్తిలో పంచుకుంటున్నారు.

**ఆస్తి, అప్పుల పట్టీ**

| అప్పులు | మొత్తం ₹ | ఆస్తులు | మొత్తం ₹ |
|---|---|---|---|
| ఋణదాతుల | 3,50,000 | బ్యాంకులో నగదు | 3,00,000 |
| సాధారణ రిజర్వ్ | 1,00,000 | ఋణగ్రస్తులు | 2,00,000 |
| శరత్ మూలధనం | 3,00,000 | సరుకు | 1,50,000 |
| సింధు మూలధనం | 2,00,000 | భూమి, భవనాలు | 2,00,000 |
| | | ఫర్నీచర్ | 1,00,000 |
| | **9,50,000** | | **9,50,000** |

కింది షరతులతో సమీర్‌ను భాగస్తునిగా చేర్చుకొనుటకు వారు అంగీకరించారు.

(A) అమర్ లాభాలలో 1/5 వంతు వాటా కొరకు రూ. 2,00,000 మూలధనం సమకూర్చాలి.

(B) ఫర్నీచర్ మరియు సరుకు విలువను 10% తగ్గించి మరియు రాని బాకీల కొరకు 5% ఏర్పాటు చేయాలి.

(C) భూమి, భవనాల విలువను 20% పెంచాలి.

(D) సంస్థ గుడ్‌విల్‌ను రూ. 80,000 విలువ కట్టారు.

అవసరమైన ఆవర్జా ఖాతాలు, నూతన సంస్థ ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

## SECTION – E

1 × 10 = 10

సూచన : ఏదైన ఒక ప్రశ్నకు సమాధానము వ్రాయండి.

19. సాయి అండ్ కో చైనా వారు 100 రేడియోలను దీప్తి అండ్ కో వారికి పంపినారు. ఒక్కొక్క రేడియో ఖరీదు రూ. 500 లు. సాయి అండ్ కో వారు భీమా నిమిత్తం రూ. 500 మరియు రవాణా నిమిత్తం రూ. 800 చెల్లించినారు. దీప్తి అండ్ కో వారు 80 రేడియోలను ఒక్కొక్కటి రూ. 600 లకు అమ్మినారు. ఈ దిగువ ఖర్చులను దీప్తి అండ్ కో వారు చెల్లించినారు.

రవాణా – రూ. 20, అమ్మకపు ఖర్చులు – రూ. 130, కమీషన్ – రూ. 2,400

దీప్తి అండ్ కో వారు చెల్లించవలసిన మొత్తంనకు బ్యాంకు డ్రాఫ్టును జతపరిచారు. దీప్తి అండ్ కో వారి పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపండి.

20. ఈ క్రింది వసూళ్ళు – చెల్లింపుల ఖాతా 31-12-2015 న తిరుపతి క్లబ్ నకు చెందినవి. ఆదాయ వ్యయాల ఖాతాను తయారుచేయండి.

**Dr.** వసూళ్ళు – చెల్లింపుల ఖాతా **Cr.**

| వసూళ్ళు | మొత్తం (₹) | చెల్లింపులు | మొత్తం (₹) |
|---|---|---|---|
| To తెచ్చిన నిల్వ | 1,000 | By జీతాలు | 6,000 |
| To చందాలు (2016 కు చెందిన రూ. 700 లతో కలిపి) | 6,600 | By అద్దె, పన్నులు | 1,700 |
| To పెట్టుబడులపై వడ్డీ | 2,000 | By స్టేషనరీ | 200 |
| To బ్యాంకు వడ్డీ | 550 | By పోస్టేజీ | 30 |
| To ఫర్నిచర్ అమ్మకం | 500 | By సైకిల్ కొనుగోలు | 1,800 |
| | | By తేల్చిన నిల్వ | 920 |
| | **10,650** | | **10,650** |

సర్దుబాట్లు :

(A) చెల్లించిన అద్దె, పన్నులలో 2014 వ సంవత్సరానికి చెందినది రూ. 200, కలసి ఉన్నది.

(B) చెల్లించవలసిన జీతాలు రూ. 900

(C) వచ్చిన చందాలలో 2014 వ సంవత్సరానికి చెందినది రూ. 600 కలసి ఉన్నది.

(D) 2015 సంవత్సరానికి రావలసిన చందాలు రూ. 400

(E) అమ్మిన ఫర్నిచర్ అసలు విలువ రూ. 800

## SECTION – F

$2 \times 5 = 10$

**సూచన :** ఏవేని రెండు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

21. అమర్ జూలై 1, 2015 తేదీన రూ. 10,000 లకు సరుకులను సుందర్‌కు అరువుపై అమ్మినాడు. అదే మొత్తానికి అమర్ 3 నెలల బిల్లును సుందర్‌పై రాసినాడు. సుందర్ ఆ బిల్లును అంగీకరించి అమర్‌కు తిరిగి పంపినాడు. అదే రోజున అమర్ ఆ బిల్లును తన బ్యాంకులో 10% నకు డిస్కౌంట్ చేసుకున్నాడు. గడువు తేదీన సుందర్ బిల్లును ఆదరించాడు. అమర్ పుస్తకాలలో చిట్టా పద్దులు రాయండి.

22. జనవరి 1, 2015 తేదీన రణధీర్ అండ్ కో రూ. 60,000 లకు యంత్రాన్ని కొనుగోలు చేసింది. సరళ రేఖ పద్ధతి ప్రకారం సంవత్సరానికి 10% తరుగుదల లెక్కిస్తున్నారు. ఏప్రిల్ 1, 2017 తేదీన కంపెనీ ఆ యంత్రాన్ని రూ. 36,000 లకు అమ్మివేసింది. ప్రతి సంవత్సరము సంస్థ పుస్తకాలను డిసెంబర్ 31 తో ముగిస్తారని భావిస్తూ యంత్రం ఖాతాను తయారు చేయండి.

23. మిస్టర్ రవి తన ఖాతా పుస్తకాలను ఒంటి పద్దు విధానములో నిర్వహిస్తున్నాడు.

| | |
|---|---|
| 01-04-2015 నాటి మూలధనం | రూ. 20,000 |
| సంవత్సరములో సొంత వాడకాలు | రూ. 8,000 |
| 31-03-2016 నాటి మూలధనం | రూ. 22,000 |
| కొత్తగా ప్రవేశపెట్టిన మూలధనం | రూ. 6,000 |

పై వివరాల నుండి రవికి వచ్చిన లాభం లేదా నష్టాన్ని లెక్కించండి.

24. కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ పద్ధతి వలన కలిగే ప్రయోజనాలు వివరించండి.

## SECTION – G

$5 \times 2 = 10$

**సూచన :** ఈ క్రింది వానిలో ఏవైనా **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు **5** పంక్తులకు మించకుండా రాయండి.

25. అనుగ్రహ దినాలు
26. తరుగుదల రేటు సూత్రం వ్రాయుము
27. అదనపు కమీషన్
28. ప్రత్యేక విరాళాలు
29. రెడీ–టూ–యూజ్
30. ఈక్విటీ వాటాలు అనగా నేమి ?
31. ఒంటి పద్దు విధానం వలన ఏవైనా 2 ప్రయోజనాలు వ్రాయండి.
32. లక్షయ్, భరత్‌లు 3 : 2 నిష్పత్తిలో లాభాలను పంచుకునే భాగస్తులు. వారు దినేష్ ని భాగస్తునిగా చేర్చుకొని 1/5 వంతు లాభాలలో వాటాను ఇచ్చినారు. నూతన లాభ, నష్టాల నిష్పత్తిని లెక్కింపుము.